ఎంబీఏ (టీఎం), ఎంబీఏ (ఈవినింగ్) ప్రవేశాల నోటిఫికేషన్

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 23: ఓయూ పరిధిలోని ఎంబీఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్-ఈవినింగ్), ఎంబీఏ (పార్ట్ టైం-ఈవినింగ్) కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైంది. ఓయూ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం సెమిస్టర్ విధానంలో అందజేసే ఈ కోర్సుల్లో చేరేందుకు ప్రవేశ పరీక్షకు హాజరవ్వాల్సి ఉంటుందని ఓయూ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ ఇంచార్జి డైరెక్టర్ ప్రొఫెసర్ పి.జలపతి తెలిపారు. పరీక్షకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు చెప్పారు. తమ వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాలను డౌన్‌లోడ్ చేసుకొని, నియమిత ఫీజు రశీదుతో సహా తమ కార్యాలయంలో అక్టోబర్ 19లోగా సమర్పించాలని పేర్కొన్నారు. రూ.500 అపరాధ రుసుముతో అక్టోబర్ 24వ తేదీవరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. పరీక్షను అక్టోబర్ 27వ తేదీన నిర్వహిస్తామని తెలిపారు. పై రెండు కోర్సులూ ఈవినింగ్ కోర్సులేనని చెప్పారు. టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఎంబీఏ కోర్సు కాల వ్యవధి రెండేళ్లు కాగా, పార్ట్‌టైం ఎంబీఏ కోర్సు కాలవ్యవధి మూడేళ్లని పేర్కొన్నారు. టీఎస్ ఐసెట్-2024లో అర్హత సాధించినవారు ఈ పరీక్ష రాయాల్సిన అవసరం లేదని, వారు దరఖాస్తు సమర్పించి, నేరుగా కౌన్సిలింగ్‌కు హాజరుకావచ్చని వివరించారు. ఈ రెండు కోర్సులకూ డిగ్రీ పూర్తి చేసి రెండేళ్లు ఎగ్జిక్యూటివ్ కేడర్‌లో విధులు నిర్వర్తించిన అనుభవం ఉండడం తప్పనిసరి అని చెప్పారు.

బీఎస్-ఎంఎస్ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 23: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఎస్-ఎంఎస్ (కంప్యూటర్ సైన్స్-ఫైవ్ ఇయర్ ఇంటిగ్రేటెడ్ డ్యుయల్ డిగ్రీ ప్రోగ్రాం) పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు రెండు, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చే నెల 29వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

డీపీఈడీ, బీపీఈడీ పరీక్ష ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 23: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని డీపీఈడీ, బీపీఈడీ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. డీపీఈడీ, బీపీఈడీ కోర్సుల రెండు, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

టీజీ సెట్ ప్రాథమిక కీపై అభ్యంతరాల స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 23: రాష్ట్రవ్యాప్తంగా అసిస్టెంట్ ప్రొఫెసర్, లెక్చరర్ పోస్టులకు అర్హత సాధించేందుకు నిర్వహించే టీజీ సెట్-2024 పరీక్ష ప్రశ్నాపత్రం ప్రాథమిక కీని ఇప్పటికే విడుదల చేశామని, దీనిపై అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు సెట్ మెంబర్ సెక్రెటరీ ప్రొఫెసర్ గడ్డం నరేశ్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్ నంబర్, పుట్టిన తేదీ ఉపయోగించి, లాగిన్ అయి, అభ్యంతరాలు లేవనెత్తవచ్చని చెప్పారు. దానికి సంబంధించిన సాక్ష్యాలను సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మంగళవారం నుంచి గురువారం వరకు ఈ అవకాశం అందుబాటులో ఉంటుందన్నారు. దీనిని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బీఆర్ఎస్ నాయకుల అరెస్టు

చిలకలగూడ పోలీస్ స్టేషన్ నుంచి విడుదలైన మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత, బీఆర్ఎస్ నాయకులు

బన్సీలాల్‌పేట్, సెప్టెంబర్ 23: గాంధీ దవాఖానలో మాతా, శిశు మరణాలు ఎక్కువయ్యాయని, వాటి వివరాలను తెలుసుకోవడానికి బీఆర్ఎస్ నిజనిర్ధారణ కమిటీ సభ్యులైన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సోమవారం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌లతో కలిసి గాంధీ దవాఖాన వద్దకు వచ్చారు. అప్పటికే అక్కడ భారీగా మోహరించిన పోలీసులు వారిని అడ్డుకున్నారు. లోపలికి వెళ్లడానికి అనుమతించలేదు. వారికి మద్దతుగా బన్సీలాల్‌పేట్ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఎ.విజయ్‌శంకర్, కె.దేవేందర్ అక్కడికి చేరుకొని జై తెలంగాణ నినాదాలు చేశారు. అనంతరం వారిని పోలీసులు అరెస్టు చేసి చిలకలగూడ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సాయంత్రం సొంత పూచికత్తుపై వారిని వదిలిపెట్టారు. మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత, బీఆర్ఎస్ నాయకులు ఎస్.రాజేందర్, దేశపాక శ్రీనివాస్, ఓ.రాజు, అనిత వారికి మద్దతుగా పీఎస్‌కు వచ్చారు.

మెట్టుగూడ కార్పొరేటర్ అరెస్టు

అడ్డగుట్ట: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు గాంధీ వైద్యశాలను సందర్శించి పరిస్థితులపై అధ్యయనం చేయాల్సి ఉండగా మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీతను చిలకలగూడ పోలీసులు సోమవారం ఉదయమే అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ శిశు మరణాలపై ప్రభుత్వ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుందని ఆమె విమర్శించారు.

ప్రతి కళాకారుడికి గుర్తింపు దక్కాలి

తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ యాదగిరి

సమావేశంలో పాల్గొన్న ఎస్.యాదగిరి, ఇతర కళాకారులు

అడ్డగుట్ట, సెప్టెంబర్ 23: మలిదశ ఉద్యమంలో భాగమైన ప్రతి కళాకారుడికి గుర్తింపు దక్కాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ ఎస్.యాదగిరి అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల జేఏసీకి అనుబంధంగా తెలంగాణ ఉద్యమకారుల కళావేదిక(టీయూకేవీ)ను ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్‌లో ముఖ్య కళాకారుల సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. జేఏసీ చైర్మన్ యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ నాయకత్వంలో తెలంగాణలోని అన్ని ప్రాంతాల్లో కళాకారుల సమావేశాలు విస్తృతంగా జరుగుతున్నాయని అన్నారు. ప్రతి కళాకారుడికి న్యాయం జరిగేల చూడడమే టీయూకేవీ ముఖ్యోద్దేశమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు డొలక్ యాదగిరి, తుమ్మల ప్రపుల్ రాంరెడ్డి, చంద్రన్న ప్రసాద్, అన్వర్ పటేల్, రంగారెడ్డి, డప్పు స్వామి, చంద్రుడు, హరిప్రసాద్, సంతోష, కరుణాకర్, రాజు పాల్గొన్నారు.

బస్తీ అభివృద్ధికి కృషి చేస్తా



బస్తీ అధ్యక్షుడిగా గెలుపొందిన శేఖర్ ముదిరాజ్‌ను సత్కరించిన ఎమ్మెల్యే తలసాని

బేగంపేట్ సెప్టెంబర్ 23: బస్తీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని, అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. బేగంపేట్ డివిజన్ ఎన్‌బీటీనగర్ పాటిగడ్డ బస్తీకి నూతన బస్తీ అధ్యక్షుడిగా ఎన్నికైన శేఖర్‌ముదిరాజ్ సోమవారం ఎమ్మెల్యేను బస్తీ ప్రజలతో వచ్చి వెస్ట్ మారేడ్‌పల్లిలోని నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా శేఖర్‌ను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. బస్తీ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. బస్తీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో బేగంపేట్ డివిజన్ బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు అఖిల్ హమ్మద్, రఫీక్, ఆరీఫ్, ఇలియాజ్, సిద్ధిక్, నసీమా, శారద, అమ్ములు పాల్గొన్నారు.

దళిత జర్నలిస్టు సభ కరపత్రం ఆవిష్కరణ

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌తో కలిసి కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దళిత జర్నలిస్ట్ ఫోరం గ్రేటర్ కమిటీ ప్రతినిధులు

బేగంపేట్ సెప్టెంబర్ 23: దళిత జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో జరిగే దళిత జర్నలిస్ట్ చైతన్య సభ కరపత్రాలను మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆవిష్కరించారు. ఈనెల 27న రవీంద్ర భారతిలో నిర్వహించే సభకు హాజరు కావాలని కోరుతూ వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను దళిత జర్నలిస్ట్ ఫోరం ప్రతినిధులు కలిసి ఆహ్వానాన్ని అందజేశారు. దళిత జర్నలిస్ట్‌లకు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మొదటి ప్రాధాన్యత కల్పించాలని, అక్రెడిటేషన్ కమిటీలో స్థానం కల్పించడంతోపాటు దళిత సీనియర్ జర్నలిస్ట్‌లకు నామినెటెడ్ పదవులు కల్పించాలనే తదితర అంశాలపై సభను నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు బండారు రాజు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు దొమ్మాటి శివకుమార్, ప్రధాన కార్యదర్శి మీసాల ఎల్లేశ్, గ్రేటర్ గౌరవ అధ్యక్షుడు బాబురావు, గ్రేటర్ కార్యవర్గ సభ్యులు వార్త రాములు, మహేందర్, రాయుడు, సాగర్, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ అభివృద్ధికి 3500 కోట్లు కేటాయించాలి



విలేకరుల సమావేశంలో లేఖను చూపిస్తున్న లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్

సికింద్రాబాద్, సెప్టెంబర్ 23: హైదరాబాద్ నగర అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించిన రూ.10వేల కోట్లలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి రూ.3500 కోట్లు కేటాయించాలని లష్కర్ జిల్లా సాధన సమితి సభ్యులు కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేక రాసినట్టు సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్ సోమవారం ఆయన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు.

ఐడీహెచ్‌కాలనీలో కూలిన ఇంటి పైకప్పు

ఐడీహెచ్ కాలనీ పాత బ్లాకులో కూలిన ఇంటి పైకప్పు

బన్సీలాల్‌పేట్, సెప్టెంబర్ 23: న్యూబోయిగూడలోని ఐడీహెచ్‌కాలనీలో పదో నంబరు పాత బ్లాకులోని కిచెన్ పైకప్పు సోమవారం కూలిపడింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. విషయం తెలిసిన వెంటనే అక్కడికి చేరుకున్న డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు పరిస్థితిని పరిశీలించారు. సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్, కార్పొరేటర్ హేమలతకు సమాచారం ఇచ్చారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సికింద్రాబాద్ మండల తహసీల్దార్ కార్యాలయం నుంచి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఆదిల్ అక్కడికి చేరుకొని వివరాలను నమోదు చేసుకున్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీని అమలు చేయాలి

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 23: రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వెలువరించిన మేనిఫెస్టోలో పేర్కొన్న హామీని తప్పనిసరిగా అమలు చేయాలని తెలంగాణ స్టేట్ ఆల్ యూనివర్సిటీస్ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ (టీజీ ఏయూపీటీఏ) డిమాండ్ చేసింది. అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతినిధులు రాష్ట్ర మంత్రి సీతక్కను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్ట్ టైం లెక్చరర్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా పార్ట్ టైం లెక్చరర్లకు నెలకు రూ.50వేల వేతనం, పన్నెండు నెలల పాటు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారని, సమస్యను కేబినెట్‌లో చర్చిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు డాక్టర్ రవీందర్‌గౌడ్, డాక్టర్ ఎర్రం నాగేంద్రం, డాక్టర్ ఎం.కుమార్, డాక్టర్ శ్రీలక్ష్మిరెడ్డి, డాక్టర్ భిక్షపతి, డాక్టర్ ఏడుకొండల్, డాక్టర్ లింగస్వామి, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ రాజేశ్, డాక్టర్ విఠల్, డాక్టర్ శేఖర్, డాక్టర్ నరేశ్, డాక్టర్ పండరీరెడ్డి, డాక్టర్ శంకర్, డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ ఎండీ ఖాన్, డాక్టర్ గంగాధర్, డాక్టర్ ఎం. రాము, డాక్టర్ భీంరావు, డాక్టర్ మహేశ్, డాక్టర్ రమేశ్, డాక్టర్ యుగంధర్, డాక్టర్ పల్లవి తదితరులు పాల్గొన్నారు.

30న యువజనోత్సవాలు

సిటీబ్యూరో, సెప్టెంబర్ 23 (నమస్తే తెలంగాణ): ఈనెల 30న సికింద్రాబాద్ బోట్స్ క్లబ్‌లోని యువజన సర్వీసుల శాఖ ప్రాంగణంలో యువజనోత్సవాలు, జిల్లా స్థాయి సైన్స్ మేళా నిర్వహిస్తున్నట్టు హైదరాబాద్ జిల్లా యువజన క్రీడా అధికారి సుధాకర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోటీల్లో భాగంగా నేపథ్య పోటీలు, ఫోక్ డ్యాన్స్, ఫోక్ సాంగ్, కవిత్వం, కథా రచన, పెయింటింగ్, ప్రకటన, హస్తకళ, వస్త్ర ఉత్పత్తులు, వ్యవసాయ ఉత్పత్తుల్లో పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. 15 నుంచి 29 ఏండ్ల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులను లక్డీకపూల్‌లోని స్నేహ సిల్వర్ జూబిలీ భవన్‌లో ఉన్న యువజన కార్యాలయలంలో అందించాలని కోరారు. ఈనెల 27లోపున దరఖాస్తులు సమర్పించాలని కోరారు. మరింత సమాచారం కోసం 040-23205577 నంబర్‌ను సంప్రదించాలని వివరించారు.

28న ఎంజే మార్కెట్‌లో గజల్ షాయారీ

సిటీబ్యూరో, సెప్టెంబర్ 23 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ వారసత్వాన్ని కాపాడుట, కళలను ప్రోత్సహించేందుకు జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఈనెల 28న సాయంత్రం ఎంజే మార్కెట్ ప్రాంగణంలో గజల్, షాయారీ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రముఖ గజల్, షాహిరి కళాకారులచే నిర్వహించనున్నందున ఆసక్తిగల వారంతా బుక్ మై షో లింక్ ద్వారా బుక్ చేసుకొని సీటును రిజర్వ్ చేసుకోవాలని జీహెచ్ఎంసీ కోరింది. గ్రేటర్ హైదరాబాద్ వారసత్వ సంపదను కాపాడేందుకు జీహెచ్ఎంసీ విశేష కృషి చేస్తుందని జీహెచ్ఎంసీ కమిషనర్ పేర్కొన్నారు. హైదరాబాద్ వారసత్వ సంపదను భవిష్యత్తు తరాలకు అందించాలనే సంకల్పంతో ప్రజా సంబరాల కార్యక్రమాల ద్వారా చేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు కమిషనర్ చెప్పారు. పరిమిత సీట్లు ఉన్నందున ఆసక్తి గల వారందరూ బుక్ మై షో ద్వారా బుకింగ్ చేసుకోవాలని కమిషనర్ కోరారు.

బోయిగూడలో డ్రైనేజీ పనుల ప్రారంభం

బోయిగూడ ప్రధాన రోడ్డుపై పనులను పరిశీలిస్తున్న నాయకులు

బన్సీలాల్‌పేట్, సెప్టెంబర్ 23: న్యూబోయిగూడలోని గొల్లకొమరయ్యకాలనీ ప్రధాన రహదారిపై డ్రైనేజీ మరమ్మతులు పనులు ప్రారంభమయ్యాయి. సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆదేశాల మేరకు సోమవారం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ డీఈ ఆంజనేయులు, ఏఈ రఘు పర్యవేక్షణలో పనులు ప్రారంభించారు. సమస్య చెప్పగానే స్పందించి పరిష్కారానికి చర్యలు చేపట్టిన ఎమ్మెల్యేకు గొల్లకొమరయ్య కాలనీ అధ్యక్షుడు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కె.లక్ష్మిపతి, దేశపాక శ్రీను, కరీం, మోహన్‌రావు, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

ఫ్లోరింగ్ పనులు పరిశీలించిన ఏఈ

పనులను ప్రారంభిస్తున్న అధికారులు, నాయకులు

సికింద్రాబాద్, సెప్టెంబర్ 23: ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులకు వెంటనే స్పందిస్తున్నామని జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ సర్కిల్ ఏఈ కౌశిక్ అన్నారు. సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని భవానినగర్, ఎరుకల బస్తీలో ఫ్లోరింగ్ పనులను ఏఈ కౌశిక్ , బీఆర్ఎస్ నాయకులు కరాటే రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రూ.7లక్షల 30వేల వ్యయంతో పనులు చేపట్టినట్టు తెలిపారు. త్వరలోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయియాదవ్, శంకర్, మస్తాన్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని మృతదేహాలు లభ్యం

అడ్డగుట్ట, సెప్టెంబర్ 23: గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం గాంధీ ఆసుపత్రిలో ఈనెల 16న గుర్తుతెలియని సుమారు 45 ఏండ్ల వ్యక్తి అపస్మారకస్థితిలో పడి ఉన్నాడు. అక్కడే సెక్యూరిటీ సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న నర్సింహ గమనించి వెంటనే సిబ్బందికి, ఔట్‌పోస్టు పోలీసులకు సమాచారం అందించారు. వారు వచ్చి పరిశీలించగా అప్పటికే సదరు వ్యక్తి మరణించినట్టు వైద్యులు నిర్ధారించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని గాంధీ మార్చురీలో భద్రపరిచినట్లు పోలీసులు తెలిపారు.

ఫుట్‌పాత్‌పై..

బేగంపేట్ సెప్టెంబర్ 23: సికింద్రాబాద్ మహంకాళి ఆలయ సమీపంలో ఫుట్‌పాత్‌పై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని సోమవారం మహంకాళి పోలీసుల స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం మహంకాళి పీఎస్ కానిస్టేబుల్ శ్రావన్‌కుమార్ పెట్రోలింగ్ విధుల్లో ఉండగా ఆలయ సమీపంలో అపస్మారకస్థితిలో వ్యక్తి పడిఉన్నట్టు గుర్తించారు. దీంతో అధికారులకు సమాచారం అందించాడు. పోలీస్ అధికారులు వచ్చి పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్టు నిర్ధారించారు. గుర్తుతెలియని మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతుడు సుమారు 55 ఏండ్లు ఉంటాడని, ఒంటిపై బూడిద రంగు షర్టు, గ్రే గీతల ప్యాంటు, రెడ్ కలర్ జాకెట్ ధరించి ఉన్నట్టు పోలీసులు తెలిపారు. మృతుడికి సంబంధించిన వారు మహంకాళి పోలీసులను సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

బస్సు వెనుక చక్రాల కిందపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

బేగంపేట, సెప్టెంబర్ 23: ఆర్టీసీ బస్సు వెనుక చక్రాల కిందపడి గుర్తు తెలియని ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన సోమవారం మహంకాళి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం సికింద్రాబాద్ నుంచి గండిమైసమ్మ వైపు వెళ్తున్న రూట్ నంబర్ 227 ఆర్టీసీ బస్సు ఉదయం 10.50 గంటల సమయంలో ప్యారడైజ్ సీటీవో కోరమండల్ కాంప్లెక్స్ వద్దకు చేరుకుంది. అక్కడే ఫుట్‌పాత్‌పై ఉంటున్న గుర్తు తెలియని (మానసిక స్థితి బాగులేదు) ఓ వ్యక్తి వేగంగా పరుగెత్తుకుంటూ వచ్చి బస్సుకు తన తలతో బలంగా గుద్దుకున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు అతడు బస్సు వెనుక చక్రాల కింద అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న బేగంపేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పాపయ్య ఘటనా స్థలానికి చేరుకొని మహంకాళి పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక సమాచారం మేరకు మృతుడు భిక్షాటన చేస్తుంటాడని పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసుకున్న మహంకాళి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ట్రావెల్ సంస్థపై కేసు నమోదు

కాచిగూడ,సెప్టెంబర్ 23: అమాయకులను నమ్మించి డబ్బులు దండుకున్న ఓ ట్రావెల్ ఏజెన్సీపై కాచిగూడ పోలీసులు కేసు నమోదు చేశారు. కాచిగూడ ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్ తెలిపిన వివరాల ప్రకారం కడపకు చెందిన గంటసాల సుభాశ్ చంద్ర(44) కుద్బిగూడలో లోటాస్ హాలిడే టూర్స్, ట్రావెల్స్ ఏజెన్సీని నడుపుతున్నాడు. కొంత కాలంగా అమాయకులను మభ్యపెట్టి విదేశీ వీసా లు, విహార యాత్రలకు వెళ్లేందుకు టికెట్లను ఇప్పిస్తానని వారి నుంచి రూ.30 లక్షలు దండుకున్నా డు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై దాడి

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 23: విధినిర్వహణలో ఉన్న ఆర్టీసీ ఉద్యోగులపై దాడి చేస్తే కఠిన చర్యలు ఉంటాయని పోలీసు అధికారులు, ఆర్టీసీ ఉన్నతాధికారులు పదేపదే చెబుతున్నా దాడి ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి. హెచ్చరికలతో దుండగులు ఏ మాత్రం వెనకడుగు వేయడం లేదు. ఓయూ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇఫ్లూ వై జంక్షన్ సమీపంలో తమకు దారి ఇవ్వలేదనే కారణంతో కుషాయిగూడ బస్సు డిపో డ్రైవర్ గణేశ్‌పై దుండగులు దాడి చేసిన ఘటన మరువకముందే తిరిగి అదే తరహా ఘటన పునరావృతమైంది. ఇన్‌స్పెక్టర్ రాజేందర్ కథనం ప్రకారం కుషాయిగూడ డిపోకే చెందిన ఆర్టీసీ డ్రైవర్ యాదయ్య దారి ఇవ్వలేదనే నెపంతో అతడిపై ఇద్దరు దాడికి పాల్పడ్డారు. వారు వారాసిగూడకు చెందిన ఒక టెంట్‌హౌజ్‌లో పనిచేస్తున్నారు. దాడి చేస్తుండగా అప్రమత్తమైన యాదయ్య ఒకరిని గట్టిగా పట్టుకుని పోలీసులకు అప్పజెప్పారు. దాడికి పాల్పడిన వారిని టెంట్‌హౌజ్ ట్రాలీ డ్రైవర్ జాన్, మరొకరిని జగదీశ్‌లుగా గుర్తించి, పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఐస్‌క్రీం పార్లర్‌లో చోరీ

బొల్లారం, సెప్టెంబర్ 23: ఐస్‌క్రీం పార్లర్‌లో దొంగతనం జరిగింది. ఈ సంఘటన సోమవారం బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ వివరాల ప్రకారం రక్షణ శాఖ పరిధిలో ఉన్న ఆర్ఎస్ఐ క్లబ్ వద్ద మిల్క్ ఐస్‌క్రీం పార్లర్‌ను ఆర్మీ సిబ్బంది నడుపుతున్నారు. ఆదివారం రాత్రి షెట్టర్ విరగగొట్టి లోపలికి వెళ్లి క్యాష్ కౌంటర్‌లోని నగదు, సీసీ కెమెరాలు, నెట్ వర్క్ సెటప్ టీవీని దొంగలించారు. ఆర్మీ సిబ్బంది ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT SECUNDERABAD
O.S.NO. 530 OF 2024
Between:
Annaladeshi Chilkamma and others ... Plaintiffs
And
1. The Tahsildar, Musheerabad, Mandal, Musheerabad, Secunderabad.
2. All Concerned ... Defendants
To
All concerned ... Defendant No.2
NOTICE
That the Plaintiffs have filed the above said suit for Declaration of Plaintiffs as Legal Heir of deceased Annaladeshi Ramulu died on **27.12.2021** and the said matter is posted on **04.10.2024.** If any person/s are having any claim or objection, then they may appear before the above said Honb'le Court on the said date at 10.30 a.m. either in person or through the counsel, failing which the matter will be decided in your absence as per law.
//BY ORDER OF THE HON'BLE COURT//
E. BABU RAO, Advocate
Mobile No.: 9848524438